క్లుప్తంగా...

సిద్దులగుట్టలో ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్: మూడురోజుల పాటు జరిగే సిద్దులగుట్ట దేవాలయం జాతర ప్రారంభోత్సవంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, పాలాభిషేకం, రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్, నార్సింగి ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, వై. కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి నేతలు మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నేతలు



ఎమ్మెల్యే ఈటల సమక్షంలో బీజేపీలో బీఆర్ఎస్ నేతలు

శంషాబాద్: పట్టణంలోని ఊట్‌పల్లి, ఇందిరానగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు దేవేందర్, కౌన్సిలర్ కొండ ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని ఈ సందర్భంగా ఈటల వారికి సూచించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి



ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉమామహేశ్వరిరెడ్డి

అత్తాపూర్: యువత ఓటు విలువ తెలుసుకోని ఓటరు లిస్టులో పేర్లు నమోదు చేసుకోవాలని జనహిత వేల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వరిరెడ్డి వెల్లడించారు. ఓటరు ప్రత్యేక నమోదు కేంద్రాన్ని శనివారం హైదర్‌గూడ జనప్రియ అపార్ట్‌మెంట్ మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటరు లిస్టులో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి



ఆయిల్‌బాల్స్‌ను వేస్తున్న సిబ్బంది

బండ్లగూడ: సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోని ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర వెల్లడించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీలలో బురదమయంగా మారిన స్థలాలో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్‌లను వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాపయ్యయాదవ్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, డిఈఈ యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు లక్ష్మినారాయణ, రాము, సిబ్బంది వేణు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలి

రాయదుర్గం: విద్యార్థులు ఒక లక్ష్యంను ఏర్పరుచుకుని దాని సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఏకెఖాన్ సూచించారు. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోయూజీసీ సూచనలపై ఆఫీస్ ఆఫ్ ది డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కొత్త విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'దీక్షారంభ్: స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్' (ఎస్ఐపీ) కార్యక్రమాన్ని నిర్వహించింది.అందులో భాగంగా ' ది ఆర్ట్ ఆఫ్ గోల్ సెట్'అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు ఉండాలని సూచించారు. సింబయాసిస్ కళాశాల న్యాయ విభాగాధిపతి డాక్టర్ అనితాసేబుల్ లింగం, చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉర్దూ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్‌కే ఇష్తియాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సారూ.. న్యాయం చేయండి

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



బుద్వేల్‌లో నిరసనలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం సభ్యులు, లబ్ధిదారులు

రాజేంద్రనగర్: తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ బుద్వేల్ భూముల వద్ద నిరసన నిర్వహించారు. సీఎం కేసీఆర్ తమ విషయంలో స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బుద్వేల్ తెలంగాణరైతు సంఘం అధ్యక్షులు కోరని సదానంద్, ప్రధాన కార్యదర్శి కోరని బాల్‌రాజ్ మాట్లాడుతూ.. బుద్వేల్ గ్రామంలో 350 ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకుందన్నారు. అందుకు గాను ప్రభుత్వం 26 ఎకరాల స్థలాన్ని రైతులకు అందించిందన్నారు. 66 మంది పట్టాదారులకు 800 గజాల చొప్పున పోజిషన్లో ఉన్న 82 మందికి 200 గజాల చొప్పున ప్రభుత్వంపట్టాలను అందించిందన్నారు. ప్రస్తుతం ఈ భూమిపైన మా కుటుంబాలన్నీ ఆధారపడ్డాయని 800 గజాలు 200 గజాల చొప్పున కుటుంబ సభ్యులందరం పంచుకున్న 50 గజాలు చొప్పున రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరా స్థలం తీసుకోని 1000 గజాల చొప్పున స్థలం ఇవ్వాలని వారుడిమాండ్ చేశారు. సీఎం సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 148 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాల్‌రెడ్డికి బీజేపీ టికెట్ కేటాయించండి



బాల్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్‌రెడ్డికి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీజేపీ వివిధ మోర్చాల నాయకులు వెల్లడించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లి బొక్క బాల్‌రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేస్తూ రంగారెడ్డి అర్బన్ జిల్లా నుంచి యువతకు ఆదర్శంగా ఉంటూ ఎంతో మందిని బీజేపీ వైపు ఆకర్షితులను చేశారన్నారు. గత కార్పొరేటర్ ఎన్నికల్లో రాజేంద్రనగర్ అభ్యర్థి తరపున బీజేపీ గెలుపునకు కీలక బాధ్యత వహిస్తూ బీజేపీ అభ్యర్థిని గెలిపించారన్నారు. ఈ సారి తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ అధిష్టానం అవకాశం ఇస్తే ఖచ్చితంగా బొక్క బాల్‌రెడ్డిని గెలిపించుకంటామన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు జి.బాబురావు, ఓబీసీ మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ నర్సింహ,, జిల్లా కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు నిఖిల్, గోనే శ్రీకాంత కొంగళ్ల నవీన్, రాజ్‌పాల్‌రెడ్డి, అజయ్, పవన్, సచిన్, మహేష్‌ముదిరాజ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించండి



ఎంపీకి వినతి పత్రం ఇస్తున్న మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

మణికొండ: మున్సిపాలిటీలలో ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రూ.15వేలు ఇవ్వటం ఎంత వరకు సబబని వారు చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ, నార్సింగి, శంషాబాద్ మున్సిపాలిటీలు, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లలో పనిచేస్తున్న బిల్‌కలెక్టర్‌లు, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు శనివారం అయనను కలిశారు. ఈ సందర్భంగా వారు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అనే పేరు లేకుండా చేస్తామని, అందరినీ క్రమబద్ధీకరిస్తామని అసెంబ్లీలో పేర్కొన్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ శాఖలో వీఆర్ఏలు, హోం గార్డులను క్రమబద్ధీకరించినట్టుగానే తమనూ క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో నాలుగు మున్సిపాలిటీలకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్, మణికొండ, నార్సింగి, శంషాబాద్ మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని కలిసి కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్, మణికొండ, నార్సింగి, శంషాబద్ మున్సిపల్ కార్యాలయాలలో వివిధ కేటగిరిలో కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది, వాటర్ మెన్ సిబ్బంది, ఎలక్ట్రిషన్స్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల వీఆర్ఏ, ఆర్టీసీ, కార్మికులను క్రమబద్ధీకరిస్తూ ప్రకటించినట్లుగానే ఎన్నో ఏళ్లు నుంచి చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితం గుడపుతున్న మున్సిపల్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని కోరారు.



చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

రాజన్నగుట్టను కబళించొద్దు

మణికొండ: అతి పురాతనమైన రాజన్నగుట్ట మీద ఉన్న శివాలయాన్ని కబళించవద్దని, దాన్ని ప్రభుత్వం అలాగే ఉంచి అభివృద్ధి చేయాలని ఖానాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామ శివారులో రాజన్నగుట్టపై శివాలయం ఉంది. అది కోకాపేటలో ఇటీవల వేలం వేసిన ఓ ప్లాట్‌లోకి చూపి అమ్మకం చేసినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఏకంగా దేవాలయం వరకు సదరు ప్లాట్ కొనుగోలు చేసిన వారు జెండాలను పాతటంతో వాటిని గ్రామస్థులు తొలగింప చేశారు. శనివారం చేపట్టిన సర్వేను వారు అడ్డుకుని ఆందోళనకు దిగారు. ఖానాపూర్ కౌన్సిలర్ జి.అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గండయ్య పాల్గొన్నారు.



రాజన్నగుట్ట శివాలయం వద్ద ఆందోళనకు దిగిన ఖానాపూర్ గ్రామస్థులు

దేవాలయాల అభివృద్ధికి కృషి



కమిటీని ప్రకటిస్తున్న వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని దేవాయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని మున్సిపల్ వైస్ చైర్మెన్ జి.వెంకటేశ్‌యాదవ్ అన్నారు. శనివారం నార్సింగి చిదంబరేశ్వర భక్త సమాజం, హనుమాన్, పోచమ్మ దేవాలయాల కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల కమిటీ చైర్మెన్‌గా వైస్ చైర్మెన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కేంద్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కమిటీ వైస్ చైర్మెన్‌గా వినోద్‌కుమార్, అధ్యక్షునిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాము, బాబురావు, సురేష్, శ్రీనివాస్, సుభాష్, జయసింహా తదితరులను ఎన్నుకున్నారు.

శివాజీనగర్ అభివృద్ధికి సహకరిస్తాం



మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్‌ను కలిసిన శివాజీనగర్ అంబేద్కర్ యూత్ నాయకులు

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్ కాలనీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహరిస్తామని మణికొండ మున్సిపల్ చైర్మెన్ కె. నరేందర్‌ముదిరాజ్ అన్నారు. కాలనీలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నారు. వారంతా మాజీ సర్పంచ్ యాలాల నరేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ కె. నరేందర్‌ముదిరాజ్, వైస్ చైర్మెన్ కె. నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డిలను వారు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు కె. రమేష్, ఉపాధ్యక్షులు కె. రాజు, బి.నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు సామాయాదవరెడ్డికి ఘన నివాళి



యాదవరెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు సామా యాదవరెడ్డి 46వ వర్ధంతిని శనివారం ఉప్పర్‌పల్లి చౌరస్తాలోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. యాదవరెడ్డి కుమారుడు, సంఘ సేవకుడు సామనవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు, యాదవరెడ్డి అభిమానులు హజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలిదశ ఉద్యమంలో యాదవరెడ్డి పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. 50 సంవత్సరాల క్రితమే ఎంటెక్ వరకు చదివి ఉన్నత ఉద్యోగం కోసం కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశారని వివిధ పార్టీలకు చెందిన నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సామ భూపాల్‌రెడ్డి, కొలన్ సుభాష్‌రెడ్డి, మోండ్ర కొమురయ్య, నారగూడెం మల్లారెడ్డి, మ్యాడం రమేశ్వర్‌రావు,సుధాకర్‌రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి, వై.శ్రీధర్, పలుగుచెరువు మహేష్, జాలిగం చిత్తారీ, రమేష్‌ముదిరాజ్,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజిన్‌లో మంటలు.. కాలిబూడిదైన కారు



కారుకు అంటుకున్న మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

రాజేంద్రనగర్: కూతురును హాస్టల్‌లో దింపి ఇంటికి వెళుతుండగా కారు ఇంజన్‌లో మంటలు చెలరేగి అగ్నికి ఆహుతైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లి లక్ష్మిగూడ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, సునీత భార్యభర్తలు. వీరి కూతురును శనివారం ఉదయం నగర శివారులోని ఓ హాస్టల్‌లో వదిలి తమ స్విఫ్ట్ కారులో పయనమైయ్యారు. రాజేంద్రనగర్ ఏజీవర్సిటీ వద్ద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపానికి రాగానే ఇంజిన్ నుంచి పొగలు లేశాయి. దీంతో శ్రీనివాస్ దంపతులు వెంటనే కారు దిగేశారు. నిమిషాల వ్యవధిలో కారుమొత్తం మంటలు వ్యాపించాయి. దీంతో స్థానికులు విషయాన్ని ఉప్పర్‌పల్లి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ సంఘటనలో కారు పూర్తిగా కాలిపోయింది. ఎప్పుడు బిజీగా ఉండే ఈ రోడ్డుపై ప్రమాదం జరగడంతో కిలోమీటర్ వరకు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

అవమాన భారంతో ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మృతి చెందిన మహిళ

శంషాబాద్ రూరల్: పని చేసిన చోట సెల్‌ఫోన్ దొంగిలించిందనే నెపంతో అవమానభారానికి గురైన మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని బహదూర్‌గూడ గ్రామానికి చెందిన మంగమ్మ(40)కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆమె భర్త నర్సింహా కొన్నేళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందడంతో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ క్రమంలో గ్రామంలో ఓ భవన నిర్మాణం పనులకు వెళ్లింది. ఈ నెల 1న అక్కడ ఓ సెల్‌ఫోన్ కనిపించలేదు. ఈ ఫోన్‌ను మంగమ్మ తీసుకుందని అనుమానించి, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టారు. తీసుకున్న ఫోన్‌ను తిరిగి తెచ్చివ్వాలని బెందిరించడంతో పాటు దూషించారు. ఈ అవమానాన్ని భరించలేక మంగమ్మ 4వ తేదీ రోజు రాత్రి ఇంట్లో కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. గాయాలైన ఆమెను పోలీసులు చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉందని సీఐ ఏ.శ్రీధర్‌కుమార్ తెలిపారు.

ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులకు ఏబీవీపీ మద్దతు



శంషాబాద్: ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ అన్నారు. డిమాండ్లను పరిష్కరించాలంటు గత తొమ్మిదిరోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు పట్టణంలో చేపడుతున్న జిల్లా స్థాయి నిరసన దీక్షకు అయన సంఘిభావం ప్రకటించారు. ఏళ్లుగా సరైన వెతనాలు లేకుండా ఉద్యోగాలు చేస్తున్న వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కరించేందుకు ప్రభుత్వం వెనకంజ వేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో 'లేక్ క్లీన్ అప్ డ్రైవ్'



రాయదుర్గం: నిత్యం కంప్యూటర్లు..పుస్తకాలతో కుస్తీలు పట్టే విద్యార్థులు కాస్తా వీకెండ్స్‌లో సేవా దృక్పథాన్ని చాటుతూ 'లేక్ క్లీన్ అప్ డ్రైవ్' చేపట్టారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ సెల్ విభాగం, హెచ్‌సీయూ పారిశుద్ధ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వైట్ రాక్స్, చెరువు వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, వ్యర్థాలు, చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ భీంసింగ్ మాట్లాడుతూ వైట్‌రాక్స్ వద్ద ఉన్న స్థలాన్ని దుర్వినియోగం చేయడం వల్ల క్యాంపస్ అట ఈ ప్రాంతంలోని జంతువులు, పక్షులు గాయపడతాయన్నా రు. కార్యక్రమంలో హెచ్‌సీయూ శానిటేషన్ విభాగం అధికారులు వెంకటదాస్, జునైద్, సోనీ, నితిన్, అభిలాష్, శంకర్‌నాయక్ బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందం పాల్గొన్నారు.

టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుస్తాం

రాజేంద్రనగర్ బీజేపీ టికెట్ కోసం పలువురి దరఖాస్తు



రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటున్న నారగూడం మల్లారెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌ను తనకు కేటాయించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి శనివారం ధరఖాస్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ బలోపేతంలో ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. తనకు టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో రాజేంద్రనగర్‌లో విజయం సాధిస్తానన్నారు. కార్యక్రమంలో అడికే జనార్దన్, లక్ష్మయ్య, నందు పాల్గొన్నారు.

అత్తాపూర్: రాజేంద్రనగర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే టికెట్‌ను తనకు కేటాయించాలని బీజేపీ మహిళా నాయకురాలు ఉమామహేశ్వరిరెడ్డి నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.

మణికొండ: రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ టికెట్ తమకు ఇవ్వాలని శనివారం గురుశిష్యులు ఒకే సారి దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకుడుసిద్దపేట జిల్లా ఇంచార్జి టి. అంజన్‌కుమార్ గౌడ్, ఆయన శిష్యుడు, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ కె. నరేందర్‌రెడ్డిలు దరఖాస్తులు చేసుకున్నారు. వీరద్దరిదీ పార్టీలో గురు శిష్యుల అనుబంధం ఉంది. ఇద్దరిలో ఎవరికి టికెట్ వచ్చినా గెలుపు కొరకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

శంషాబాద్ : రాజేంద్రనగర్ నియోకవవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తును అందజేశారు. సీనియర్ నాయకుడిగా తనకు అవకాశం కల్పించాల్సిందిగా ఆయన ఇప్పటికే పలుమార్లు కోరారు. శంషాబాద్ నర్ఖూడ గ్రామానికి చెందిన బుక్క వేణుగోపాల్ బీజేపీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటికి ఆ తర్వాత టీడీపీలో చేరి సుధీర్ఘకాలం పనిచేశారు. గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం కూడా ఉంది.

అత్తాపూర్: రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా తనకు బీజేపీ నుంచి టికెట్ ఇవ్వాలని కోరుతూ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి శనివారం బీజేపీ కార్యాలయంలో ఇన్‌చార్జీలు దాసోజు మల్లేష్, ఆకుల విజయ్‌లకు కార్యకర్తలు, బీజేపీ అభిమానులతో కలిసి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అత్తాపూర్‌లోని తన కార్యాలయంలో మల్లారెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లుగా పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్రమోదీ అడుగుజాడల్లో నడుస్తూ తన పూర్తి జీవితాన్ని బీజేపీ పార్టీకే అంకితం చేస్తూ వివాహం కూడా చేసుకోకుండా తన పూర్తి సమయాన్ని పార్టీకే సమర్పించానన్నారు. కార్యక్రమంలో రాచూరి రాజశేఖర్, కాడెం సుధాకర్, నల్లింగ్ రమేష్, సాబాద విజయ్‌కుమార్ పాల్గొన్నారు.